# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE

Autonomous and NAAC Accredited with 'A' Grade (3.17 CGPA)
Opp. Mc Laurin High School, Raja Ram Mohan Roy Road, Kakinada 533001, Andhra Pradesh, India.
email: kakinada.jkc@gmail.com, Tel: 0884-2379480 Fax: 0884-2379480

# Newsletter

Issue:February 2022




## Announcements

- Women empowerment cell is going to conduct **Certificate course on Cutting & Textile Designing from 03-02-2022.**
- An Autonomous Expert Review committee is going to visit the college on 25th& 26th February 2022.
- National Science Day celebrations on 28-02-2022

# College Activities

## Inauguration of Certificate course on Cutting & Textile Designing on 03-02-2022 :

Under the guidance of the principal, The women Empowerment Cell of the college has taken an initiative to start a certificate course for the benefit of the girl students. This course will help them to be independent and self employed in future. A certified trainer has been engaged to train these skills.













## Lecture Series on Career Development on 03-01-2022:






As a regular practice of the college, the center for 21st century skills and Women Empowerment Cell together has started a career development programme on “Goal Setting” for making the students aware of their career in future. A series of lectures were delivered for this programme by eminent persons from different places.






## A Talk on Union Budget on 08-02-2022:

The Department of Economics, under the chairmanship of the principal, has conducted a programme with the students as one of the best practices of the college “A talk on Union Budget”. Ihe students, through this programme, will be able to understand the situation of the country’s economy and GDP growth rate so that thy will realize their responsibility.





## Inauguration of paddy field with Azolla(biofertilizer) and without Azolla for comparative study project by the Botany students on 08-02-2022:

The department of Botany, with the innovative idea, started paddy field in the Botanical Garden of the college. The principal, along with the students and the faculty, has participated in sowing the paddy knots activity.






## Field Visit to Korangi Wildlife Sanctuary by Dept. of Zoology & Aqua Culture on 09-02-2022:

The college will have field trips for the students of all departments. As a part of this, The department of Zoology& Aqua Culture had a field visit to Korangi wildlife Sanctuary, which is famous for Mangrove Forest adjacent to a tiny village and Island which was whimsically called Hope Island by the British officials in the hope that it would be protected from environmental disasters.



## Poster release for the Occasion of International Mother-Tongue Day on 16-02-2022:

On the occasion of the International Mother tongue Day, the department of oriental languages has conducted a poster presentation commemorating the importance of the Mother Tongue under the chairmanship of the principal. An eloquent speaker and a poet Sri Gootam Swamy was present on the occasion.




## Student and Faculty Exchange Program of Zoology Dept. with A.S.D. Women's College, Kakinada on 16-02-2022:






Department of Zoology had MOU with A.S.D Government Degree College for Women(A), Kakinada for Student and faculty Exchange program as an innovative practice of the department. Students of both colleges benefited by the opportunity for having lectures from other colleges and got their mind refreshed.

## Faculty visit to Government Degree College (A) Rajahmundry for the preparation of autonomous review committee visit on 17-02-2022:





Our College team visited Government Degree College (A), Rajahmundry for the preparation of Autonomous Expert Extension Review Visit for making necessary arrangements in the college for the visit.

## Invitation to RJD CE Rjy for the Autonomous Review Visit:



On the Occasion of UGC Autonomy Expert Review Committee Visit, the coordinators of IQAC and Academic cell inviting RJD CE, Rajahmundry at his office as he is one of the committee members.

**An Expert Lecture by Prof P.HariBabu by the dept. of Zoology and Acua culture on 18-02-2022:**



Prof P.HariBabu, Former Principal and Dean, addressing the students on SHRIMP culture - Potentialities prospects and future opportunities by the dept. of Zoology and Aquaculture on 18-02-2022

**Campus cleaning and plantation by students and faculty:**









As a regular practice of the college in every month the students and faculty participate in clean and green program in which the faculty and the students taking part in cleaning of the campus and plantation in the campus.

**Student Exchange Program by the Dept. of Commerce with ASD Women's College(A) on 19-02-2022:**




Department of Commerce had MOU with A.S.D Government Degree College for Women(A), Kakinada for Student and faculty Exchange program as an innovative practice of the department. Students of both colleges benefited by the opportunity for having lectures from other colleges and got their minds refreshed.

**Essay Writing Competition on the eve of National Science Day conducted by the Dept. of Computer Applications on 21-02-2022:**

Essay writing competition conducted on the occasion of Science Day 2022

Topic: science and technology for economic development of India

Venue: LCD Hall






**International Mother-Tongue Day celebrations on 21-02-2022:**

Every Year on 21st February, The Department of Telugu organizes the "Harivillu" programme as the special occasion of "MatruBashaDinostavam". On the day Department conducted various competitions like Elocution, Essay writing, Dancing & Singing among the students. Cultural events related to the mother tongue and traditional dress competition were also being held in the programme. Department of Telugu issued certificates and prizes to the participants and to the winners.

Guests attended for this event are Dr.T.Satyanarayana -AKNU, Dr.Gootam Swami – RJY, Dr.K.SUDHAKHAR- RJY, and Dr.Ryali prasad -Aaditya Degree College.





**Natural Fertilizer Preparation by the dept. of Botany on 21-02-2022:**Department of Botany has taken an initiative for the preparation of bio-fertilizers from the bio-waste material of the college as an innovative and the best practice of the college.





## One-week APITA program Completed on 21-02-2022:

A One-week APITA program completed to B.Com and BA final year students. Both Commerce and Political Science HODs were encouraged by the principal to conduct the program. It was also decided that the same program would be conducted to all the final year B.Sc. students also very soon.




## State level student seminar on the eve of National Science Day conducted by the Dept. of Computer Science on 22-02-2022:




State level student seminar onthe occasion of National Science Day conducted by the department of Computer Science at Computer Science lab1

## District level Quiz Program Conducted on 22-02-2022:

Our P. R College students P.Mounica got 2nd prize in quiz and Pydi Nissi and Murre Siri got 2nd Prizes in district level competitions conducted by D.M.H.O. Kakinada. East Godavari.





## Water Coolers were donated by the Alumni Kotla Siva Shankar Rao on 23-02-2022:




## Receiving the Chairman of UGC Autonomous Expert Review Committee at Kakinada on 24-02-2022:

**As the UGC Autonomy Expert Review committee visit was scheduled on 25th & 26th February2022, the principal and the coordinators of IQAC & Academic Cell were receiving the committee members on 24th February2022.**







## UGC Autonomous Expert Review Committee Visit on 25-02-2022 & 26-02-2022:

**The power point presentation by the principal, Dr. B.V.Tirupanyam to the committee about the progress, achievements and expenditure of the college for the last five years in a vivid and crystal clear way. The committee visited each and every department and verified the records and files.**







## National Science Day Events on 28-02-2022:

National Science Day Celebrations - 2022 were held in Department of Physics and Electronics, P.R. Govt. College under the chairmanship of Principal Dr. B.V. Tirupanyam and Head of the Department, Sri UVBB Krishna Prasad.

Keeping in view of motivating the faculty and students towards research and development, the Department planned to install the statue of Sir C.V. Raman in the campus. By circulating this message, present final year students of batch 2019-22 came forward to contribute their fund in the installation of the statue. Dr. D.L. Sastry, Prof. Andhra University (Retd.), the Chief Guest unveiled the statue and addressed the gathering about the importance of National Science Day and the great contribution of Sir C.V. Raman for our Nation.

Regarding this special day, the Department of Physics and Electronics conducted inter collegiate online quiz competition on 22nd Feb' 2022 "Integrated Approach in Science

Technology for a Sustainable Future” with cash prizes of Rs1000/- , Rs750/- and Rs500/- for $I^{st}$ , $2^{nd}$ and $3^{rd}$ place winners of the program respectively.




The Principal Unveiling the statue of Sir C.V. Raman at the College Physics Research Laboratory on the eve of National Science Day.

## Mathematics project Exhibition on $28^{th}$ Feb 2022












The Principal examining the students' display of their handicrafts on the eve of ANIMAL DIVERSITY EXPO on 28-02- 2022 organized by the Department of Zoology and Aquaculture.



# JKC Activities

## Career Guidance Program by K. L. University on 22-02-2022:









# Staff Achievements

**IQAC Co-Ordinator, Dr. P.Hari Ram Prasad, Participated in xxxI AIFUCTO seminar on 07/2/2022:**




**Participated in xxxi AIFUCTO seminar in S.V. University and presented a paper on post Covid situation in Higher education on 07/2/2022.**

**IQAC Co-ordinator Dr. P.Hari Ram Prasad paying tributes to Prof.S.A.S.N.Varma :**






**Dr. P.Hari Ram Prasad IQAC Co-Ordinator paying a tribute to Prof. S.A.S.N. Varma at Andhra University**

# College in News

# విద్యతోపాటు ఉపాధిలోనూ శిక్షణ



**శిక్షణ పొందిన వారికి కుట్టుమెషీన్లు పంపిణీ చేస్తున్న మేయర్ శివప్రసన్న, చంద్రకళాదీప్తి తదితరులు**

**కాకినాడ:** విద్యతోపాటు ఉపాధిలోనూ శిక్షణ పొంది జీవితంలో రాణించాలని కాకినాడ మేయర్ సుంకర శివప్రసన్న సూచించారు. కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాలలో మహిళా సాధికారిక సెల్ ఆధ్వర్యంలో కుట్టుమెషీన్‌లో శిక్షణ పొందిన వారికి బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఎస్ఆర్ఎంటీ అధినేత కంటిపూడి సారధి సహకారంతో అక్కడి విద్యార్థినులకు సర్టిఫికెట్లతోపాటు కుట్టుమెషీన్లు అందజేశారు. మేయర్ మాట్లాడుతూ విద్యార్థినులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇలాంటి శిక్షణలు ఉపయోగపడతాయన్నారు. కౌడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి మాట్లాడుతూ ఎంతో మంది దాతలు ప్రోత్సహించడం వల్ల ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు కర్రి భామిరెడ్డి, ప్రిన్సిపాల్ తిరుపాణ్యం, మహిళా ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ శ్రీదేవి, నవసేన ఉమెన్ ఎంపవర్‌మెంట్‌సెల్ ఫౌండర్ డాక్టర్ పారతదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనుల పరిశీలన**

కాకినాడ మేయర్ సుంకర శివప్రసన్న బుధవారం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. స్థానిక 31వ డివిజన్‌లో కమ్యూనిటీహాలు నిర్మాణ పనులను పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మంత్రిప్రగడవారివీధిలోని డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఆప్రాంత ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## పీఆర్ కళాశాల హిస్టరీ విభాగాధిపతికి సన్మానం

**తొండంగి:** పెరుమాళ్లపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాకినాడ పీఆర్ కళాశాల హిస్టరీ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నరసింహస్వామిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. ప్రజాస్వామ్య స్థాపనలో ప్రపంచ విప్లవాల పాత్ర అనే అంశంపై జరిగిన వర్క్‌షాపునకు నరసింహస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్థాపనకు ఫ్రెంచ్ విప్లవం, అమెరికా, రష్యా విప్లవాలు మార్గదర్శకాలుగా నిలిచాయన్నారు. నిరంతర పుస్తకం పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం ఆయనను ఘనంగా సన్మానించింది. ప్రిన్సిపాల్ ఎంవీకే మెహర్, వైస్ ప్రిన్సిపాల్ దివాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై అవగాహన

**వెంకట్‌నగర్:** ఆర్థిక వ్యవస్థ గురించి విద్యార్థులు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.తిరుపాణ్యం అన్నారు. మంగళవారం స్థానిక పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 2022-23 కేంద్ర బడ్జెట్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బడ్జెట్ పాఠ్యాంశంగా ఉన్న విద్యార్థులందరు పార్లమెంట్‌లో బడ్జెట్ విధానాన్ని తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల మధ్య బడ్జెట్ ప్రసంగంపై పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నరసంహస్వామి, అధ్యాపకులు ఎం.వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు, నాగేశ్వరరావు, డాక్టర్ హరిరామప్రసాద్ పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో 100 క్రియాశీలక కేసులు

**మసీదు సెంటర్:** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ప్రస్తుతం 100 మంది కరోనా బాధితులు చికిత్సపొందుతున్నారని జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటబుద్ధ తెలిపారు. మంగళవారం కరోనా బారినపడి ఎనిమిది మంది చేరగా, కోలుకుని 31 మంది డిశ్చార్జి అయ్యారన్నారు.

## సైన్స్ దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

**వెంకట్‌నగర్:** జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు సంబంధించిన గోడపత్రికను స్థానిక పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ బి.వి.తిరుపాణ్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో రాష్ట్రస్థాయి వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించనున్నామన్నారు. ఈనెల 19న 'పర్యావరణ పరిరక్షణలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పాత్ర' అనే అంశంపై వ్యాసరచన, 21న దేశ ఆర్థికాభివృద్ధికి సాంకేతిక విజ్ఞానం ఆవశ్యకత అనే అంశంపై వక్తృత్వ పోటీలు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్, 22న ఆన్‌లైన్ పద్ధతిలో రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## విద్యార్థుల పరస్పర మార్పిడి

**వెంకట్‌నగర్:** పీఆర్ ప్రభుత్వ డిగ్రీ, ఏఎస్‌డీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల మధ్య విద్యార్థుల పరస్పర మార్పిడి ద్వారా అభ్యసనం చేసేందుకు బుధవారం శ్రీకారం చుట్టామని కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ బి.వి.తిరుపాణ్యం, డాక్టర్ వి.అనంతలక్ష్మి తెలిపారు. ఆక్వా కల్చర్ విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం కొద్దిరోజులు అక్కడి వారు ఇక్కడ, ఇక్కడ వారు అక్కడ తరగతులకు హాజరయ్యేందుకు ఒప్పందం జరిగిందన్నారు. ఇరు కళాశాలల జంతుశాస్త్ర విభాగాధిపతులు బి.చక్రవర్తి, ఎం.వసంతలక్ష్మి ఆధ్వర్యంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.




## రైల్వే స్టేషన్ పరిసరాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

వలవల శ్రీనివాస రావు
3 mins ago
73 వీక్షించారు

కాకినాడ పి.ఆర్. కళాశాల, నన్నయ్య విశ్వ విద్యాలయ పి.జీ.సెంటర్, వి. ఎస్.లక్ష్మి డిగ్రీ కళాశాల యన్.యస్.యస్. వాలంటీర్లు కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ పరిసరాలలో స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఆది కవి నన్నయ్య యూనివర్సిటీ యన్.యస్.యస్. ముఖ్య సమన్వయ కర్త ఆచార్య కెజియారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పి.ఆర్. కళాశాల ప్రిన్సిపల్ Dr B.V. తిరుపాన్యం కార్యక్రమాన్ని ప్రా రంభించారు.

రోజంతా జరిగిన ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్. ప్రోగ్రాం ఆఫీసర్లు పి.వి. కృష్ణారావు, జె. పాండురంగారావు, కృష్ణ ప్రసాద్ ( పి.ఆర్. కళాశాల), శ్రీనివాసరావు, కృష్ణ ( పి. జీ. సెంటర్, వి. స్.లక్ష్మి కళాశాల, 200 మంది యన్.యస్.యస్. విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు గమనం-గమ్యం అవగాహన సదస్సు

### కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ, 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహణ

బాలాజీచెరువు: కొనేరు లక్ష్మయ్య (కేఎల్) డీమ్డ్ యూనివర్సిటీ, సాక్షి ఆధ్వర్యంలో మంగళవారం డిగ్రీ ఆఖరి సంవత్సరం చదివే విద్యార్థులకు గమనం-గమ్యం పేరుతో అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో కేఎల్‌యూ అధ్యాపకులు హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశం చేయనున్నారు.ఉ దయం పీఆర్ డిగ్రీ కళాశాలలో, మధ్యాహ్నం అన్నవరం సత్యవతీ దేవి మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారు. దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొనేలా కేఎల్ వర్సిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సాక్షి తూర్పుగోదావరి Tue, 22 February 2022 https://epaper.sakshi.c

## మాతృభాష పరిరక్షణకు కృషి



విద్యార్థినుల భరతనాట్యం

వెంకట్‌నగర్, న్యూస్‌టుడే: మాతృభాష పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని, భావ వ్యక్తీకరణ అమ్మభాషలానే మధురంగా ఉంటుందని ప్రముఖ కవి డాక్టర్ గూటం స్వామి అన్నారు. స్థానిక పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని కళాశాల తెలుగు, హిందీ విభాగాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, వచన కవితలు, జానపద నృత్యం పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి.వి.తిరుపాణ్యం, విభాగాధిపతి డాక్టర్ పి.హరిరామ్‌ప్రసాద్, రావి ప్రసాద్, కాకాని సుధాకర్, కె.సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.

సాంబమూర్తినగర్: ప్రతిఒక్కరూ మాతృభాషపై ఆసక్తిని పెంచుకోవాలని అన్నవరం సత్యవతి దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥ వి.అనంతలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, సాహితీవేత్త కె.గౌరీనాయుడు తెలుగు భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరిస్తూ పద్యం ఎలా ధారణ చేయాలో నేర్పిం[illegible] తరం విద్యార్థినులకు వి[illegible] నిర్వహించి బహుమతి[illegible] చేశారు. ఈ కార్యక్రమం[illegible] శాఖాధిపతి డాక్టర్ కృష్ణగా[illegible] పకులు కె.మాధవి, కె. [illegible] పి.సంజోత, ఎ.స్వాతి, అ[illegible] తదితరులు పాల్గొన్నారు.



మాతృభాషా దినోత్సవంలో మాట్లాడుతున్న ప్రిన్సిప[illegible]

## మాతృభాష మాధుర్యాన్ని గుర్తించాలి

కాకినాడ రూరల్: మాతృ భాషలోని మాధుర్యాన్ని ప్రజలు గుర్తించాలని తెలుగు పండితులు జక్కువ ప్రభాకర్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుంచి తెలుగు భాషను కచ్చితంగా అమలు చేయకపోవడంతో మాతృభాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందన్నారు. అనంతరం వాకర్స్ జిల్లా చైర్పర్సన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభాకర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్ పట్నాయక్, ఎం.వరలక్ష్మి, పీవీ రాజేశ్వరి , గరికిపాటి ఓం నమశ్శివాయ తదితరులు పాల్గొన్నారు.

### మాతృభాషా పరిరక్షణకు కృషి చేయాలి

బాలాజీచెరువు: మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రముఖ కవి గూటం స్వామి పేర్కొన్నారు. పీఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాష విశిష్టత తెలియ జేసి వ్యాసరచన, వక్తృత్వ పోటీలతో పాటు జానపద నృత్యాలు, ఫ్యాన్సీ డ్రెస్, సంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తిరుపాణ్యం, యూజీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పసుపులేటి హరి రామ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు. అన్నవరం సత్యవతీదేవి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు అధ్యాపకులు కృష్ణగాయత్రి, మాధవి, శ్యామలదేవి, స్వాతి పాల్గొన్నారు.



పీఆర్ కళాశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

### ప్రతి ఒక్కరూ మాతృభాషను గౌరవించాలి

కరప: ప్రతి ఒక్కరూ మాతృభాష తెలుగును గౌరవించి, కాపాడుకోవాలని హెచ్ఎం సత్యనారాయణ పేర్కొన్నారు. మాతృ దినోత్సవం సందర్భంగా సోమవారం అరట్లకట్ట ముత్యాల సుబ్బన్న మెమోరియల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాతృభాష విశిష్టతను ఆయన వివరించి, ప్రతి ఒక్కరూ కమ్మనిభాష, మాతృభాష తెలుగులో మాట్లాడాలన్నారు. ఉపాధ్యాయులు భావిశెట్టి లక్ష్మీనారాయణ, ఎస్.సుబ్బారావు, వీర్రాజు, తాజుద్దీన్, ఉదయ్‌భాస్కర్, శివగిరి, కామేశ్వరరావు, పీడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడరూరల్:** కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, హిందీ విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు శాస్త్రీయ నృత్య, వ్యాసరచన, వక్తృత్వం తదితర పోటీలను సోమవారం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ బీవీ తిరుపాణ్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందీ విభాగాధిపతి డాక్టర్ పి.హరిరామ్‌ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి జి.స్వామి పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ర్యాలిప్రసాద్, కె.సుధాకర్ పాల్గొన్నారు.

● కాకినాడ ఏఎస్‌డీ కళాశాల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని కళాశాల అధ్యక్షుడు డాక్టర్ అనంతలక్ష్మి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా సాహితీవేత్త గౌరీనాయుడు పాల్గొన్నారు.




# స్వచ్ఛమేవ జయతే..

**సాంబమూర్తినగర్:** విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కెజియారాణి పిలుపునిచ్చారు. పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అక్కు ఎంఎస్ఎన్ పీజీ సెంటర్, వీఎస్ లక్ష్మీ మహిళా డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. పీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల బృందాలు టౌన్ రైల్వేస్టేషన్, బస్టాండు వద్ద శుభ్రం చేశారు. ప్రిన్సిపల్ తిరుపణ్యం, కృష్ణారావు, పాండురంగారావు పాల్గొన్నారు.


రైల్వేస్టేషన్‌లో చెత్తను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

సాక్షి తూర్పుగోదావరి 3/

కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతిచెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని మృతుడి బంధువులకు అప్పగించినట్టు ఎస్ఐ తెలిపారు.

## పీఆర్ డిగ్రీ కళాశాలకు వాటర్ కూలర్ బహూకరణ


కళాశాలకు వాటర్ కూలర్ అందజేస్తున్న దృశ్యం

బాలాజీచెరువు: పీఆర్ డిగ్రీ కళాశాలకు నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శీలి చెన్నం శ్రీహరి రూ.30 వేలు విలువగల మూడు వాటర్ కూలర్లు అందజేశారు. కళాశాల పూర్వవిద్యార్థి కోట్ల శివశంకరరావు ద్వారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపాణ్యంకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను కళాశాల పూర్వవిద్యార్థుల సంఘ అధ్యక్షుడు కర్రి భామిరెడ్డి, యూజీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పసుపులేటి హరిరామప్రసాద్, డాక్టర్ చెన్నారావు అభినందించారు.

ఈనాడు
epaper.eenadu.net

# ఉద్యాన విజ్ఞానం

న్యూస్‌టుడే, కాకినాడ(వెంకట్‌నగర్)

విద్యార్థులే కర్షకులవుతున్నారు.. వ్యవసాయ క్షేత్రాన్నే తరగతి గదిలా మార్చుకుంటున్నారు. ప్రత్యక్షంగా నేర్చుకుంటూ.. ముందుకు 'సాగు'తున్నారు.. కాకినాడలోని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు. వీరికి బోటనీ-హార్టికల్చర్ విభాగం అధ్యాపకులు పాలపర్తి సారా, డాక్టర్ ఎం.కృష్ణారావు మెలకువలు నేర్పుతున్నారు. రైతులకు ఉపకరించే జీవ ఎరువుల తయారీకి కళాశాల ఆవరణలోనే నాడెప్ కంపోస్టు యార్డు సిద్ధం చేయించారు. వృక్షశాస్త్ర ఉద్యానం(బొటానికల్ గార్డెన్)లో పాఠ్యాంశాలను ఆచరిస్తున్నారు. అజిత్ కుమార్ అనే విద్యార్థి రైతుగానూ వ్యవహరిస్తున్నారు. ఎకరా విస్తీర్ణంలో రసాయన ఎరువులు వాడకుండా పంటలు పండిస్తున్నారు.

## జీవామృతం ఇలా..

విద్యార్థులతో స్వయంగా జీవామృతం తయారుచేయిస్తున్నారు. ఆవు మూత్రం, పేడ, బెల్లం, శెనగపిండి, మెత్తని మట్టిని కలిపి ద్రవరూపంలో తయారు చేస్తున్నారు. దానిని మొక్కలకు అందిస్తుండటంతో వాటికి ఉపయోగపడే సూక్ష్మజీవులు వృద్ధి చెందుతున్నాయి. ఇవి నేలలో వేరువ్యవస్థకు దగ్గరగా ఉండి మొక్కలకు కావాల్సిన బలాన్ని, పోషక పదార్థాలను అందిస్తున్నాయని చెబుతున్నారు.

## కంపోస్టు ఎరువుకోసం..

ఆవరణలో రాలిన మొక్కల ఆకులు, ఎండు కొమ్మలు, కలుపు మొక్కలను ఇటుకల తొట్టిలో నింపి దానిపై పేడతో అలికి, మెత్తటి మట్టిని ఒక పొరగా వేసి, నీటితో తడుపుతున్నారు. దానిపై పచ్చిరొట్టను నాలుగైదు అడుగులు వరకు, దానిపైన మట్టి వేశారు. నీడలో ఉండడంతో మూడు నెలల తరువాత కుళ్లి ఎరువుగా మారుతుంది. దానినే పంటలకు వినియోగిస్తున్నారు.



జీవ, రసాయన ఎరువుల వినియోగంలో వ్యత్యాసం తెలిపే మడులు



జీవామృతం ఎలా తయారుచేయాలో వివరిస్తున్న అధ్యాపకులు

## మంచి ఫలసాయం

మొక్కలు బాగా పెరిగి, ఎక్కువ దిగుబడి వచ్చేందుకు, చీడపీడలను తట్టుకునేందుకు రసాయనాలను అధికంగా వినియోగిస్తున్నారు. దాంతో మనకు తెలియకుండానే విషపూరిత ఆహారాన్ని తీసుకోవాల్సి వస్తోంది. సహజసిద్ధమైన ఆహార పదార్థాలు, కూరగాయలు అందించేందుకు మావంతు బాధ్యతగా సేంద్రియ విధానాన్ని విద్యార్థులకు నేర్పుతున్నాం. కళాశాల ఆవరణనే పొలంలా మార్చేశాం.

**- డాక్టర్ ఎం.కృష్ణారావు, వృక్షశాస్త్ర అధ్యాపకులు**

## పాఠం.. ప్రయోగాత్మకం

కళాశాలలోని బొటానికల్ గార్డెన్‌లో విద్యార్థులకు ప్రయోగ పూర్వకంగా నేర్పుతున్నాం. జీవామృతం మంచి ఫలితాలిస్తోంది. విద్యార్థులు ఆసక్తితో నేర్చుకుంటున్నారు. జీవ ఎరువులు, రసాయన ఎరువులకు తేడా ఏంటో స్వయంగా తెలుసుకుంటున్నారు.

**-పాలపర్తి సారా, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు**

## కూరగాయలు పండిస్తున్నా..

హార్టికల్చర్ మూడో సంవత్సరం చదువుతున్నా. చేబ్రోలులో ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్నా. పొలంలో రసాయనాలు లేకుండా కూరగాయలు పండిస్తున్నా. మాది వ్యవసాయ కుటుంబం. అమ్మ మంగాదేవికి సాయంగా నిలుస్తున్నా. పాఠాల్లో నేర్చుకున్నది.. పొలంలో ఆచరించి ఫలితాలు సాధిస్తుండడం సంతోషంగా ఉంది.

**- అజిత్‌కుమార్, విద్యార్థి**

Date : 25/02/2022 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI ) PageNo : 02

సాక్షి
తూర్పుగోదావరి

## పీఆర్ కళాశాలను సందర్శించిన యూజీసీ కమిటీ



**పీఆర్ కళాశాలను సందర్శించిన యూజీసీ కమిటీ**

**బాలాజీచెరువు:** పీఆర్ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి హోదాను రెన్యువల్ చేసే విధానంలో భాగంగా యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ సభ్యులు పీఆర్ డిగ్రీ కళాశాలను శుక్రవారం సందర్శించారు. కళాశాలలో ఉన్న బిల్డింగులు, తరగతి గదులు, ల్యాబ్, తాగునీరు వసతి సౌకర్యం, గ్రంథాలయం, క్రీడా మైదానాలు తదితర వాటిని సందర్శించి నివేదిక తయారు చేశారు. శనివారం సాయంత్రం వరకూ కళాశాల ప్రాంగణంలో ఉన్న వసతులను సందర్శించనున్నారు. యూజీసీ కమిటీలో సర్దార్ పటేల్ వర్సిటీ (గుజరాత్)వీసీ శిరిష కులకర్ణి, సునీల్‌కుమార్(హుబ్లీ, కర్ణాటక ప్రిన్సిపాల్), ఎల్‌డీ హారికేరి, విద్యాశాఖ ఆర్‌జేడీ కృష్ణ బృందంగా ఉండగా కళాశాల ప్రిన్సిపాల్ తిరుపాణ్యం, యూజీసీ కో–ఆర్డినేటర్ పసుపులేటి హరిరామప్రసాద్ వసతులు వివరించారు .

## ముగిసిన యూజీసీ కమిటీ పర్యటన



**వీసీ సునీల్ పుష్కర్‌ను సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ తిరుపాణ్యం**

**బాలాజీచెరువు:** పీఆర్ డిగ్రీ కళాశాలలలో అటానమస్ కొనసాగింపు పక్రియలో భాగంగా పరిశీలనకు వచ్చిన యూజీసీ కమిటీ పర్యటన శనివారంతో ముగిసింది. చివరిరోజు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు, ఎన్‌సీసీ, ఉమెన్ ఎంపవర్‌మెంట్‌సెల్‌లను సందర్శించారు. అన్ని సదుపాయలు సక్రమంగా ఉన్నాయని కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. విద్యావసతులపై విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు సర్ధార్ పటేల్ వర్సిటీ వీసీ సునీల్ పుష్కర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నన్నయ్య వర్సిటీ ప్రొఫెసర్ టీకే, ఆర్‌జేడీ కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ తిరుపాణ్యం, యూజీసీ కో–ఆర్డినేటర్ హరిరామప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.




Lokal App
MADE IN INDIA
Download now from Google Play
One-stop solution for all your local needs.

కాకినాడ పిఠాపుర్ రాజా ప్రభుత్వ కళాశాలకు స్వయం ప్రతిపత్తి పొడిగించడంలో భాగంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నియమించిన నిపుణుల కమిటీ ఫిబ్రవరి 25, 26 తేదీలలో కళాశాల ను సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి - బోధనా, బోధనేతర విషయాలు, రీసెర్చ్, లాబ్స్, మౌళిక వసతులు, పాఠ్యాంశాల్లో తీసుకుని వస్తున్న మార్పులు, పరీక్షలు, మూల్యాంకన విధానం క్రీడ వసతులు, ప్రాంగణ ఎంపికలు, ఉన్నత చదువులు వంటి విషయాలను తెలుసుకొన్నారు.

విద్యార్థులతో, పూర్వ విద్యార్థుల తోనూ ముచ్చటించారు. యు.జి.సీ కమిటీ గుజరాత్ సర్దార్ వల్లభాయ్ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య శిరీష్ కులకర్ణి నేతృత్వంలో ఆచార్య ఎల్. డి.హోరకెరే, హుబ్లీ, సునీల్ కుమార్ పుష్కర్ ఢిల్లీ వారితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి గా కళాశాల సంయుక్త సంచాలకులు డా.చప్పిడి కృష్ణ, యూనివర్సిటీ ప్రతినిధిగా ఆచార్య ఎస్ టెకె హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బీవీ తిరు పన్యం తొలుత టీమ్ ను ఎన్సీసీ గౌరవ వందనం తో ఆహ్వానించి వారికి కళాశాల అభివృద్ధి గురించి వివరించారు. కళాశాల అధ్యాపకులు డా.పి. హరి రామ్ ప్రసాద్ ( యు. జి. సి. కన్వీనర్), డా. చెన్న రావు ( అకడమిక్ కోఆర్డినేటర్) పి.వి.కృష్ణ రావు ఏర్పాట్లు సమీక్షించారు.

వలవల శ్రీనివాస రావు
26 ఫిబ్ర

66 వీక్షించారు

## అలారంతో అప్రమత్తం..

ఇటీవల కాలంలో ఇంటి దొంగలు పెరిగిపోతున్నారు. ప్రధానంగా శుభకార్యాలు, ఎక్కువ మంది కలిసిన సందర్భాల్లో కొందరు చోరీలకు పాల్పడుతున్నారు. అంతా ఇంట్లో ఉన్నప్పటికీ బంగారు ఆభరణాలు, నగదు పోతున్నాయి. ఇటువంటి వాటిని అడ్డుకట్ట వేసేందుకు పీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని సీహెచ్ ధనలక్ష్మి సెక్యూరిటీ అలారాన్ని రూపొందించారు. ఈ పరికరాన్ని తలుపులకు, బీరువా, ఇతర భద్రత అవసరమైన ప్రదేశాల్లో అమర్చుకోవాలి. మనకు తెలియకుండా ఎవరైనా వాటిని తాకితే వెంటనే అలారం మోగుతుంది. ప్రొఫెసర్ ఎస్వీజీవీప ప్రసాద్ సహకారంతో దీన్ని మరింత అభివృద్ధి చేస్తున్నానని.. అలారంతో పాటు మొబైల్‌కు మెసేజ్ అలెర్ట్, స్థానిక పోలీసులకు తెలిసేలా రూపొందించేందుకు కృషి చేస్తున్నట్లు చెబుతున్నారు.



# Editorial Team

**Editor-in-Chief: Dr.B.V.Tirupanyam, M.Sc,Ph.D.**
**Principal**

**Editors : 1) Dr. M.Soma Raju, M.A. ,M.Phil.,Ph.D.,SLET,B.L.,PGDCA.**
**Lecturers in English**
**2) P. Jyothi, M.Tech.,APSET**
**Lecturer in Computer Applications**
**P.R.Government College (A), Kakinada.**